



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 39 | మంగళవారం 2 జూలై 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



సుప్రీంకోర్టు సిబ్బంది నియామకాల్లో

## తొలిసారి రిజర్వేషన్లు

- సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లలో కొత్త విధానం
- ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం కోటా కేటాయింపు
- జూన్ 23 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్

2లో

# సిగాచి మృత్యుఘోష



- 36 మంది మరణాన్ని ధ్రువీకరించిన అధికారులు
- మరో 15 మంది ఆచూకీ గల్లంతు
- గాయపడిన 34 మందిలో ఐదుగురి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం : తెలంగాణ సీఎం హామీ

హైదరాబాద్ - సూర్య వాస్తవం, జూలై 1:

సిగాచి కంపెనీలో భీతావహ పరిస్థితి నెలకొంది. శిథిలాల తొలగింపుతో శరీరభాగాలు తెగిపడిన శవాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రమాదంలో 36 మంది మృతి చెందినట్టు అధికారులు మంగళవారం వెల్లడించారు. గుర్తుపట్ట లేనంతగా కాలిన మృతదేహాలకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. గాయపడిన 34 మందిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగి రెండు రోజులు గడుస్తున్నా శిథిలాలను పూర్తి స్థాయిలో తొలగించకపోవడంతో మరో 15 మంది ఆచూకీ మంగళవారం రాత్రి వరకు తెలియలేదు. ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే వారు సైతం మరణించే ఉంటారని భావిస్తున్నారు. తమ వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు.

**భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు : అధికారులతో రేవంత్‌రెడ్డి సమీక్ష**

ప్రమాదం జరిగిన సిగాచీ కంపెనీలో జరుగుతున్న సహాయక చర్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మంత్రులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం మీడి యాతో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కార్మి కుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు ఉచితంగా వైద్య చికిత్స అందిస్తామన్నారు. బాధితుల పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా అన్ని రకాల చర్యలూ తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు పరిశ్రమల శాఖ అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. సిగాచీ పరిశ్రమలో అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్లు తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు

- మిగతా 2లో..



## సోషల్ మీడియాను ఆయుధంగా వాడండి

- వైసీపీ యువజన విభాగంతో అధినేత జగన్ కీలక సమావేశం
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను యువత ప్రశ్నించాలని పిలుపు
- పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయడంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

తాడేపల్లి - సూర్య వాస్తవం, జూలై 1

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. అన్యా యాలను, అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకు రావడానికి

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

అవును..

# నేను అదృష్టవంతుడినే

- లాటరీ తగిలిందన్న వ్యాఖ్యలపై సిద్ధరామయ్య స్పందన
- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అదృష్టవంతుడంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ వ్యాఖ్య
- అవును, అదృష్టం వల్లే ముఖ్యమంత్రిని అయ్యానని బదులిచ్చిన సిద్ధరామయ్య
- ఇళ్ల కేటాయింపుల్లో అవినీతి జరిగిందంటూ పాటిల్ ఆరోపణలు
- మరికొందరు ఎమ్మెల్యేల నుంచి ప్రభుత్వ తీరుపై అసంతృప్తి గళం

కర్ణాటక - సూర్య వాస్తవం, జూలై 1

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అస మ్మతి సెగలు రాజుకుంటున్నాయి. సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలు అధికరార పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. ముఖ్య మంత్రి సిద్ధరామయ్య కేవలం అదృష్టం వల్లే ఆ పదవిలో ఉన్నారంటూ ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు, ముఖ్యమంత్రి అంతే ఘాటుగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ మంగళవారం మాట్లాడుతూ, "సిద్ధ రామయ్యకు లాటరీ తగిలింది. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసిందే నేను. ఆయన అదృష్టం బాగుండి ముఖ్యమంత్రి అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సూర్జేవాలాను కలిసి చెప్పాల్సిందంతా చెప్పా. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వీడియో బయటకు రావడంతో రాజకీయ దుమారం రేగింది. ఈ విమర్శలపై



ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనదైన శైలిలో స్పందించారు. "అవును.. నేను అదృష్టవంతుడినే. అందుకే ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నాను" అని బదులిచ్చారు.

**అసలేం జరిగింది?**

తన నియోజకవర్గమైన

- మిగతా 2లో..



## ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్

అమరావతి - సూర్య వాస్తవం, జూలై 1:

ఏపీ బిజెపి అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఎన్నికయ్యారు. మాధవ్‌ను ఏపీ బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికల అబ్జర్వర్, కర్నాటక ఎంపీ పీసీ మోహన్ ప్రకటించారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా మాధవ్‌కు ధృవీకరణ పత్రంను ఎంపీ పాకా సత్యనారాయణ, పీసీ మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు అధ్యక్షులుగా ఉన్న దగ్గుపాటి పురంధరేశ్వరి పార్టీ బాధ్యతలను మాధవన్ కు అప్పగించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతన అధ్యక్షుడు మాధవ్‌కు ఆ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, సోమవారం మధ్యాహ్నం ఏపీ బిజెపి అధ్యక్ష పదవి నామినేషన్ల గడవు ముగిసింది. పీవీఎన్ మాధవ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు.

2లో

- కొవ్వూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ
- గత ప్రభుత్వంలో పింఛన్ల పేరుతో దోపిడీ జరిగిందని ఆరోపణ
- రాష్ట్రంలో పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో నిరుద్యోగ భృతి
- 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం
- పేదరిక నిర్మూలనకు 'పీ4' అనే కొత్త విధానం తీసుకొచ్చామని ప్రకటన

రాజకీయ ముసుగులో

# దోపిడీని సహించను

కొవ్వూరు - సూర్య వాస్తవం, జూలై 1

ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తుండటంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో జరిగిన మోసాలకు, అక్రమాలకు చరమగీతం పాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలోని మలకపల్లిలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. సానమాండ్ర పోశిబాబు అనే లబ్ధిదారుడికి



చర్మకార పింఛను, గెడ్డం కృష్ణదుర్గకు వితంతు పింఛను అందజేసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు

- మిగతా 2లో..



## స్వలాభాపేక్ష ఏ రోజూ చూసుకోలేదు

### - దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ - సూర్య వాస్తవం, జూలై 1

రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. మంగళవారం ఏపీ బిజెపి అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిన్నటివరకు అధ్యక్షురాలిగా ఉన్న ఆమె బిజెపి జెండాను మాధవ్‌కు ఇచ్చి..

2లో

# సిగాచి మృత్యుఘోష

(మొదటిపేజీ తరువాయి)
గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా? అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**సుమోటోగా స్వీకరించిన హెచ్‌ఆర్‌సి**
పాశమైలారం అగ్నిప్రమాద ఘటనను రాష్ట్ర మానవహక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సి) సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాద ఘటనపై విచారణ జరిపి జులై 30లోగా నివేదిక సమర్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్, సంగారెడ్డి ఎస్పికి ఆదేశాలు జారీ చేసింది.

**పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు**
సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై కేసు నమోదైంది. బాధిత కుటుంబానికి చెందిన యశ్వంత్ ఫిర్యాదుతో పరిశ్రమ యాజమాన్యంపై పోలీసులు బిఎన్ఎస్ 105, 110, 117 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# అవును.. నేను అదృష్టవంతుడినే

(మొదటిపేజీ తరువాయి)
అలంద్‌లో పేదలకు ఇళ్ల కేటాయింపులో అవినీతి జరిగిందని ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఇటీవల ఆరోపణలు చేశారు. అయితే, ఈ ఆరోపణలను గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఖండించారు. కేటాయింపులన్నీ పారదర్శకంగానే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ వివాదం తర్వాత మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజు కాజే, బేలూర్ గోపాలకృష్ణ కూడా తమ ప్రభుత్వంపై అసంతృప్తిని వెళ్లగక్కారు.

**రంగంలోకి అధిష్ఠానం**
ఎమ్మెల్యేల నుంచి వరుసగా అసమ్మతి స్వరాలు వినిపిస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సూర్జేవాలాను బెంగళూరుకు పంపింది. ఆయన అసంతృప్త ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు ఉండదని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న ఊహాగానాల వెనుక బీజేపీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలు నిలిచిపోవాలనే దురుద్దేశంతోనే బీజేపీ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.


# సోషల్ మీడియాను ఆయుధంగా వాడండి

(మొదటిపేజీ తరువాయి)
సోషల్ మీడియాను ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలతో జరిగిన సమావేశంలో జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... యువజన విభాగం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని జగన్ అన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యతలో యువత ముందుండాలని దిశానిర్దేశం చేశారు. "కష్టపడి పనిచేస్తే మిమ్మల్ని నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత నాది. రాజకీయంగా ఎదగడానికి యువతకు ఇది ఒక గొప్ప అవకాశం. సమర్థత ఉన్నవారిని గుర్తించి పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి" అని జగన్ వారికి భరోసా ఇచ్చారు. యువజన విభాగం పనితీరును మరింత మెరుగుపరిచేందుకు జోన్ల వారీగా వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమిస్తున్నామని, ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన యువ నేతలు ఈ బాధ్యతలు చూస్తారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ యువతలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశారు. "పార్టీ పెట్టినప్పుడు నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నాపై అభిమానంతోనే ఎందరో నాతో కలిసి నడిచారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాం. 2014లో 67 మంది ఎమ్మెల్యేలతో గెలిస్తే, వారిలో 23 మందిని లాక్కున్నారు. అయినా విలువలు, విశ్వసనీయతకు కట్టుబడి ఉన్నాం" అని జగన్ అన్నారు. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన విషయాన్ని, 18 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి గెలిపించుకున్న సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో నాయకులకు ప్రజలతో సంబంధాలు అత్యంత ముఖ్యమని జగన్ ఉద్బోధించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారికి తోడుగా నిలబడాలని, మంచి పలకరింపుతో వారి మనసులను గెలుచుకోవాలని సూచించారు. "ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి. వారి సమస్యల్లో అండగా నిలిచినప్పుడే నాయకులుగా ఎదుగుతారు. మీ పనితీరును ఎప్పటికప్పుడు మీరే సమీక్షించుకోవాలి" అని ఆయన హితవు పలికారు.

# సమగ్ర క్రీడావిధానానికి కేంద్ర ఆమోదం

## - కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూలై 1:** కొత్త సమగ్ర క్రీడావిధానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆర్ అండ్ డీ, ఆవిష్కరణ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉపాధి ఆధారిత ప్రోత్సహకాల పథకానికి కూడా ఆమోదం లభించింది. రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్



ఇన్నోవేషన్ స్కీమ్‌కు ఆమోదం లభించింది. రూ.లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రీసెర్చ్ రంగంలో ప్రయివేటు పెట్టుబడులకు పోత్సాహంతో పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఉపాధి అవకాశాల కోసం రూ.1.07 లక్షల కోట్లు కేటాయించారు. అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని ఫిక్స్ అయ్యారు. పరమకుడి-రామనాథపురం జాతీయ రహదారికి రూ.1853 నిధులు కేటాయించారు.

# రాజకీయ ముసుగులో దోపిడీని సహించను

(మొదటిపేజీ తరువాయి)
చేసిన ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ ముందుంది**
గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు సక్రమంగా అందేవి కావని, కానీ తమ ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తాను గతంలో రూ.200 ఉన్న పింఛనును రూ.2,000 చేశానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రూ.4,000కు పెంచామని గుర్తుచేశారు. "డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాం. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ, కేరళ వంటి పెద్ద రాష్ట్రాలు కూడా ఈ విషయంలో మన దరిదాపుల్లో లేవు" అని ఆయన వివరించారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**
గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని చంద్రబాబు ఆరోపించారు. "రాజకీయ ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారిని ఉపేక్షించను. గత ప్రభుత్వంలో వైకల్యం లేనివారికి కూడా పింఛన్లు ఇచ్చి ప్రజాధనాన్ని దోచేశారు. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించాలి. గంజాయి, డ్రగ్స్ అమ్మితే తాట తీస్తాం," అని హెచ్చరించారు. వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ, గుండెపోటు అని చెప్పి తననే నమ్మించారని, ఆనాడే నిందితులను అరెస్టు చేసి ఉంటే రాష్ట్రానికి ఈ దుస్థితి పట్టేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

**అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కీలక ప్రకటనలు**
రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. నెల రోజుల్లో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, వీలైనంత త్వరగా నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, ఈ ఏడాది డిసెంబర్‌కల్లా డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామన్నారు.

**పేదరిక నిర్మూలనకు 'పీ4' విధానం**
పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా 'పీ4' (ప్రభుత్వం-ప్రైవేటు-ప్రజలు-పరోపకారం) విధానానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసిన మూలపర్తి నవ్యశ్రీ అనే విద్యార్థిని తన గోడును వెళ్లబోసుకుంది. దీనికి తక్షణమే స్పందించిన ఠాకూర్ లేబొరేటరీస్ ప్రతినిధి, ఆ అమ్మాయి చదువుతో పాటు ఉద్యోగ బాధ్యతలను తమ సంస్థ తీసుకుంటుందని ప్రకటించారు. దీనిపై సీఎం హర్షం వ్యక్తం చేస్తూ, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక హామీలిచ్చారు. ఇక్కడ డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ప్రభుత్వాసుపత్రిని 150 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు

# బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

**అమరావతి - సూర్య వాస్తవం, జూలై 1**
ప్రముఖ ఇంద్ర జాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బివి పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమ వారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో ఖైరతా బాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. పట్టాభిరామ్‌కు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. ఖైరతా బాద్‌లోని స్వగృహంలో పట్టాభిరామ్ భౌతికకాయాన్ని ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టాభిరామ్ మృతికి తెలంగాణ, ఎపి ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సంతాపం తెలిపారు.

**మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసిన పట్టాభి**
ఇంద్రజాల విద్యతో ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించడంలో బివి పట్టాభిరామ్ ఎంతో కృషి చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన ఆయన.. కౌమారదశలో కాలి వైకల్యంతో కలిగిన ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనను తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను



నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేస్తూ రోజువారి సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండు, మూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి ఎదిగారు. 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సిఎం ఎన్‌టిఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతో పాటు పలు సినిమాల్లో నటించారు. జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్లుఆరు'లోనూ డాక్టర్ పట్టాభిరామ్‌గానే కనిపించారు. ఈ క్రమంలో సినీ ప్రముఖులు శోభన్‌బాబు, అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ, జయప్రద, రాజేంద్రప్రసాద్ తదితరులు ఆయనకు అభిమానులుగా మారిపోయారు. పలు పత్రికల్లో వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు.

**పట్టాభిరామ్ మృతి పట్ల గవర్నర్ విచారం**
హిప్నాటిజం, ఇంద్రజాలంపై పలు ప్రదర్శనల ద్వారా డాక్టర్ బివి పట్టాభిరామ్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది.

**పట్టాభిరామ్ లేని లోటు తీర్చలేనిది : పవన్‌కల్యాణ్**
బివి పట్టాభిరామ్ మృతి తీరని లోటని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఇంద్రజాల ప్రదర్శనల ద్వారా వినోదాన్ని పంచడమే కాకుండా మూఢ నమ్మకాలు పారదోలేలా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పట్టాభిరామ్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# స్వలాభాపేక్ష ఏ రోజూ చూసుకోలేదు

(మొదటిపేజీ తరువాయి)
పార్టీ బాధ్యతలను అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురందేశ్వరి మాట్లాడుతూ.. "2013లో బిజెపిలోకి నేను వచ్చాను. బిజెపిలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని ఎంపీ పురంధేశ్వరి చెప్పారు. 'కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు.

# బిసి బాలికల హాస్టల్‌లో మంత్రి అనిత ఆకస్మిక తనిఖీ

## - ఆహార పదార్థాలు నాసిరకంగా ఉండటంతో ఆగ్రహం

**పాయకరావుపేట - సూర్య వాస్తవం, జూలై 1 :** అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలోని బిసి బాలికల కాలేజీ హాస్టల్‌లో మంగళవారం రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.



ఆహార పదార్థాలు నాసిరకంగా ఉండటాన్ని గమనించారు. మెనూ ప్రకారం భోజనం ఎందుకు తయారు చేయలేదని హాస్టల్ సిబ్బందిని ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ అంకంరెడ్డి గంగాభవాని ఆ సమయంలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో సాయంత్రానికి హాస్టల్ వార్డెన్‌ను అధికారులు సస్పెన్షన్ చేశారు.

# మేం అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం: మంత్రి ఖర్గే



**కర్ణాటక - సూర్య వాస్తవం, జూలై 1**
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)పై నిషేధం విధిస్తామని కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ దేశంలో విద్వేషాలను ప్రోత్సహిస్తోందని, రాజ్యాంగ పరిధికి లోబడి నడుచుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ "ఒకవేళ మేము కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే, ఆర్‌ఎస్‌ఎస్‌ను కచ్చితంగా నిషేధిస్తాం. గతంలో ఇందిరా గాంధీ గారు కూడా ఆ పని చేయలేదా? వారు కేవలం చట్టాన్ని అనుసరిస్తున్నట్లు పైకి కనిపిస్తారు. కానీ వారి అసలు ఉద్దేశాలు వేరు" అని అన్నారు. శాసనసభ్యుల పని చట్టాలు చేయడమని, తాము రాజ్యాంగానికి అతీతంగా ఎలాంటి చర్యలు తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అందిన రూ. 250 కోట్ల నిధులపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు తప్పనిసరిగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. జూన్ 27న కూడా ప్రియాంక్ ఖర్గే ఆర్‌ఎస్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి కీలక ఉద్యమాల్లో ఆ సంస్థ ఏమాత్రం పాల్గొనలేదని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ మొదటి నుంచీ రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని వ్యతిరేకిస్తోందని, ప్రస్తుతం బీజేపీ ఆ సంస్థకు ఒక కీలుబొమ్మలా మారిపోయిందని ఆయన ఆరోపించారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్

(మొదటిపేజీ తరువాయి)
ఈ పదవికి ఒక్కరే నామినేషన్ వేయడంతో.. ఏపీ బీజేపీ చీఫ్ పేరు దాదాపుగా నిన్ననే ఖరారు అయింది. అయితే ఈరోజు అధికారికంగా ప్రకటించారు. పీవీఎన్ మాధవ్‌కు బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేవైఎంలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగస్టు 10న విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో జన్మించారు. బీజేపీ సీనియర్ నేత చలపతిరావు కుమారుడే మాధవ్. చలపతిరావు రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు.

## సంపాదకీయం

# కో-లివింగ్ వల్ల నేరాలు పెరుగుతున్నాయా

తెలుగు రాష్ట్రాల్లో కో లివింగ్ కల్చర్‌పై ఆందోళన వ్యక్తమౌతోంది, అమెరికా, కెనడా లాంటి దేశాల్లో కో లివింగ్‌కు, హైదరాబాద్, బెంగళూరు, భారత్‌లోని ఇతర నగరాల్లో కో లివింగ్‌కు తేడా ఏంటి? భారత్‌లాంటి దేశాల్లో ఒకప్పుడు పరిచయంలేని అమ్మాయిలు, అబ్బాయిలు రోడ్డు వీరిదో, ఇంకెక్కడైనా బహిరంగ ప్రాంతాల్లోనో కలిసి కనిపించడాన్నే తప్పుగా భావించేవారు.కో ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చదువుకున్నా... అమ్మాయిలు, అబ్బాయిల మధ్య స్నేహానికి, కలిసి తిరగడానికి సమాజం ఓ విభజన రేఖను ఏర్పరిచింది. ఆ పరిధిలోనే మనుషుల ఆలోచనా విధానం ఉండేది.కానీ కాలక్రమేణా పరిస్థితు లు మారాయి. దిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో జీవన విధానంలో మార్పులొచ్చాయి. ఐటీ రంగం విస్తృతితో గతంలోలా ఆడ, మగ మధ్య పెద్దగా భేదాలుండటం లేదు. ఒకేచోట కలిసి పని చేయాల్సి రావడం, యువతీ యువకుల ఉద్యోగ విధులు ఒకే తరహాలో ఉండడంతో వారి ఆలోచనా విధానంలోనూ మార్పులొచ్చాయి.ఆఫీసు అవసరాల రీత్యా కలివిడిగా ఉండడం తప్పనిసరైంది. అదే సంస్కృతి జీవన విధానంలోనూ ప్రతిబింబిస్తోంది రెండు దశాబ్దాలుగా సామాజికపరంగా వచ్చిన మార్పు ఇదైతే, అదే సమయంలో ఓ మోస్తరు పట్టణాల నుంచి భారీ నగరాల దాకా అన్నిచోట్లా భారీ స్థాయిలో పెరిగిన జీవన వ్యయం.. జీవన విధానాలపై పెను ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యం నుంచి ఆవిర్భవించిందే కో లివింగ్ కల్చర్.రక్తసంబంధం, బంధుత్వం, వివాహ బంధం వంటివేవిరీ లేని ఓ అమ్మాయి లేదా అబ్బాయి, కొందరమ్మాయిలు లేదా అబ్బాయిలు ఒకే ఇంట్లో కలిసి ఉండడమే కో లివింగ్.ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కలిసి ఉన్నట్లుగా, ఇద్దరు ముగ్గురు అబ్బాయిలు కలిసి ఉన్నట్లుగానే, ముగ్గురు నలుగురు అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉండటం అత్యంత సహజమని, దాన్ని శారీరక సంబంధాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని కో లివింగ్ సంస్కృతి గురించి తెలిసిన వాళ్లు అంటున్నారు.కలిసి ఉన్నంత మాత్రాన వారు శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారన్న భావన సరికాదని, ఒకవేళ అలా ఏర్పరుచుకున్నా అది వ్యక్తిగత విషయంగా చూడాలని వారు అంటున్నారు.అయితే, పెళ్లి కాని అమ్మాయి, అబ్బాయి ఒక ఇంట్లో కలిసి ఉండడం తప్పన్న అభిప్రాయం మన సమాజంలో ఉంటుంది. ఈ కోణంలో చూసి, ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని వీహెచ్ కోరారు.పెళ్లిచేసుకుని విడిపోవడం కన్నా, ఒక చోట కొంతకాలం కలిసి జీవించడం ద్వారా వివాహ బంధంలోకి అడుగుపెట్టాలా లేదా అన్నదానిపై నిర్ణయం తీసుకోవచ్చని భావించేవారు, హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్‌ల వంటి ఖర్చులు భరించలేనివారు కో లివింగ్ స్పేసెస్‌కు ప్రాధాన్యమిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ సహా అనేక ప్రాంతాల్లో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు, బాయ్స్ పీజీలకు చాలా డిమాండ్ ఉంటుంది. ఇలాంటి నివాస సదుపాయాలు అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉంటాయి. వాళ్లు వెచ్చించగలిగే మొత్తాన్ని బట్టి సౌకర్యాలు అందిస్తుంటారు.యువతీ యువకులు, స్టూడెంట్లు, ఉద్యోగాలు చేసేవారు పీజీల్లో ఉండేందుకు ఎక్కువగా మొగ్గు చూపిస్తారు. భోజన సదుపాయంతో పాటు పీజీల్లో భద్రత ఉంటుందని భావించడం దీనికి మరో కారణం.అయితే పీజీల్లో ఉండడం ఇష్టం లేనివారు, మరింత సౌకర్యవంతంగా ఉండాలని భావించే కొందరు... ముగ్గురు, నలుగురు కలిసి సొంతంగా గదులు అద్దెకు తీసుకుని ఉంటుంటారు.ఇవి కాకుండా ఇప్పుడు కొత్తగా వ్యాప్తి చెందుతున్న సంస్కృతి కో లివింగ్.వారు ఒకే ఇంట్లో నివసించడానికి వీలుగా అవసరమైన సదుపాయాలను నిర్వాహకులు కల్పిస్తారు. ఇది సరైన విధానం కాదని, నేరాలు పెరిగే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు.సైబరాబాద్ కేంద్రంగా ఈ సంస్కృతి విస్తరించిందని వీహెచ్ చెబుతున్నారు. ఐటీ రంగం ప్రభావం హైటెక్‌సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గడచిన 20ఏళ్లుగా బాగా పెరిగింది. రియల్ ఎస్టేట్ ప్రభావంతో ఇళ్ల స్థలాల ధరలు, ఇళ్ల ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి హైటెక్ సిటీ చుట్టుపక్కల పీజీల సంఖ్యా బాగా పెరిగింది. అయితే పీజీలు సౌకర్యవంతం కాదని భావించేవారికి, స్థోమత ఉన్నవారికి, ఇంట్లోనే ఉంటున్నామన్న భావన కల్పించ డానికి, మరింత మెరుగైన సౌకర్యాలతో కో-లివింగ్ హాస్టళ్లు అందుబాటులోకొచ్చాయి.

లగ్జరీ హోటళ్లలో దొరికే సౌకర్యాలు, సేవలను ఈ పీజీల్లో కల్పిస్తున్నారు. "ఆఫీసులో కొంచెం లైక్‌మైండెడ్ అనుకున్న వాళ్లమంతా కలిసి ఒకే ఇల్లులాంటి స్పేస్‌లో ఉండటం బాగుంది. ఖర్చులూ కలిసొస్తాయి. బయట ఎక్కడో హాస్టల్లోనో, రూమ్ తీసుకుని ఒంటరిగానో ఉంటున్నామన్న ఫీలింగ్ కూడా ఉండదు" అని వరంగల్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో తన స్నేహితులతో కలిసి ఒక ఫ్లాట్‌లో ఉంటున్న ఓ యువతి చెప్పారు. ఆమె తన పేరు ప్రచురించడానికి ఇష్టపడలేదు.పెద్దగా ఖర్చుపెట్టే ఆర్థిక స్థోమత లేనివారికీ ఇది సదుపాయంగా ఉంది. కొందరు భోజన సదుపాయం కల్పిస్తుంటే మరికొందరు కామన్ కిచెన్, కామన్ లివింగ్ రూమ్, సెపరేట్ బెడ్‌రూంలో ఆడా, మగా ఒకే చోట నివసించే సదుపాయం కల్పిస్తున్నారు..భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి చదువు, ఉద్యోగాల కోసం అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్లేవారు ఇలా కో లివింగ్‌కే ప్రాధాన్యం ఇస్తారు. స్వదేశంలో ఉన్న పరిచయంతో పాటు, ఒకే దేశం, ఒకే ప్రాంతానికి చెందిన వాళ్లమన్న భావన కోసం, ఆర్థిక భారం తగ్గించుకోవడం కోసం నలుగురు లేదా ఐదుగురు అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉంటుంటారు. వంటపని, ఇంటిపని షేర్ చేసుకుంటూ కలిసి జీవిస్తుంటారు.ఇది రహస్య వ్యవహారమేవిరీ కాదు. స్వదేశంలోని వారి తల్లిదండ్రులకు, బంధుమిత్రులందరికీ ఈ విషయం తెలిసేలానే ఉంటారు. అందరూ ఇది సాధారణ విషయంగానే భావిస్తారు.ఇక సింగపూర్, మలేషియా లాంటి దేశాల్లో మరో రకం కో లివింగ్ కల్చర్ ఉంది. ఇక్కడ కుటుంబాలే ఒక ఇంటిని షేర్ చేసుకుంటుంటాయి. ఒక డబుల్ బెడ్ రూం ఇంట్లో ఒక బెడ్ రూంలో ఓ కుటుంబం, మరో బెడ్ రూంలో మరో కుటుంబం ఉంటాయి. కిచెన్, లివింగ్ ఏరియాను షేర్ చేసుకుంటాయి.కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కువగా ఉండే అలాంటి దేశాల్లో భారత్ నుంచి వలసవెళ్లిన వాళ్లు ఎక్కువగా ఈ జీవన విధానాన్ని ఆశ్రయిస్తుంటారు.ఇక బెంగళూరు, దిల్లీ, ముంబై, చెన్నై వంటి నగరాల్లోనూ ఈ కల్చర్ చాలా ఎక్కువగానే ఉంది. ఇది నైతికమా కాదా అన్న సంగతి పక్కన పెడితే కాస్త మెరుగైన సౌకర్యాలతో జీవించాలనుకునేవారు ఈ లైఫ్ స్టైల్‌కు ఆకర్షితులవుతున్నారు.లివింగ్ స్పేస్‌లో ఉండడానికి వచ్చిన యువతీ యువకుల దగ్గరి నుంచి ఆధార్, పాన్ కార్డులు, ఆఫీసు అడ్రస్, తల్లిదండ్రుల కాంటాక్ట్ తీసుకుంటాం. మా దగ్గర నివసించడానికి వచ్చే అమ్మాయిలు, అబ్బాయిల తల్లిదండ్రులకు కో లివింగ్ గురించి తెలుసో లేదో మాకు తెలియదు" అని ఆయనన్నారు.తాము నివాస, భోజన సదుపాయం కల్పిస్తామని చెప్పారు.

పెళ్లి కానివారే కాకుండా, నివసించడానికి సరైన ఇల్లు దొరకని పెళ్లయినవారు సైతం కో లివింగ్ స్పేస్‌లో ఉంటుంటారని ఆయన తెలిపారు.పెళ్లితో సంబంధం లేకుండా అమ్మాయిలు, అబ్బాయిలు ఒక చోట ఉండడంలో ఎలాంటి తప్పూలేదని సంధ్య (పేరు మార్చాం) అనే యువతి చెప్పారు."శారీరక సంబంధం సంగతి పక్కనపెడితే... చిన్నప్పటి నుంచి అమ్మాయిలను, అబ్బాయిలను వేరుగా ఉంచే సంస్కృతి వల్ల వారిద్దరికీ ఒకరినొకరు గౌరవించుకోవడం కూడా తెలియని పరిస్థితి ఉంటోంది. ఇది సమాజానికి మంచిది కాదు. ఒక చోట కలిసి ఉండడం, శారీరక సంబంధంలోకి వెళ్లాలనుకోవడం, దాన్నుంచి బయటకు రావాలనుకోవడం పూర్తిగా వారి వ్యక్తిగత విషయం" అని ఆమె అన్నారు.మెట్రోపాలిటన్ నగరాల్లో జీవన వ్యయం బాగా పెరిగిపోయిందని, మన ఆలోచనా విధానంలోనే ఉన్న సేమ్ జెండర్‌కు చెందినవారు దొరకడం కష్టమైనప్పుడు, ఆడా, మగా అన్న భేదం లేకుండా ఒక చోట కలిసి ఉండడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు.నైతిక విలువలు, సామాజిక కట్టుబాట్లు అన్ని కాలాల్లోనూ ఒకేలా ఉండవని, ఒకప్పుడు మహిళకు పరదా తప్పనిసరని, ఇప్పుడు పెళ్లికాకముందే ఒకరి గురించి ఒకరు పూర్తిగా తెలుసుకోవడమనే సంస్కృతి ఉందని, ఇది కాలానుగుణంగా వచ్చిన మార్పు అని ఆయన విశ్లేషించారు.

# బనకచర్లకు బ్రేక్ తాత్కాలికమేనా?

**కర్నూలు - సూర్య వాస్తవం**

బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్ తగిలింది. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. 3000 టీఎంసీల గోదావరి జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది.బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే



బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది.సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృథాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్, పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నారని.. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని అభ్యంతరం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది.

# కొత్త ఎమ్మెల్యేలకు ఫుల్ క్లాస్

**విజయవాడ - సూర్య వాస్తవం**

రాబోయే 2029 ఎన్నికలకు టీడీపీ ఇప్పటి నుంచే రెడీ అవుతోందా? పదే పదే నేతలతో సమావేశాలు అందుకేనా? ఓ వైపు సర్వేలు.. మరోవైపు సమావేశాలు పెట్టి హెచ్చరికల వెనుక కారణం అదేనా? కొందరు నేతలు తీరు మారడం లేదా? అందులో పాతవారితోపాటు కొత్తవారు ఉన్నారా? పార్టీ ఆఫీసులో ఆదివారం జరిగిన సమావేశానికి 56 మంది డుమ్మా కొట్టడంపై ఆయా నేతలు సీఎం చంద్రబాబు లిస్టులో ఉన్నట్టేనా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో దాదాపు ఏడు గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం.. సాయంత్రం 6 గంటలకు సాగింది. ఏడాది పాలన గురించి నేతలు, కార్యకర్తలకు వివరిస్తూనే.. అమలు చేసినవాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యర్థుల వ్యూహాలు.. గతంలో జరిగిన కొన్ని పరిణామాలను వివరించారు. సుమారు రెండు గంటలు మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. రాబోయే రెండు, మూడు దశాబ్దాల నాటికి అవసరమైన నాయకత్వాన్ని తీసుకురావాలనే ఆలోచనతో అవకాశం ఇచ్చానని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పని చేయకుండా సలహాలకే పరిమితమైన ఎమ్మెల్యేలు రాబోయేది కష్టకాలమని స్పష్టంగా చెప్పేశారు. నిత్యం ప్రజల్లో ఉండి వారి మద్దతు ఉన్నవారికే పదవులైనా, టికెట్లయినా



ఇస్తామని మరోసారి క్లారిటీ ఇచ్చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సర్వేలను విశ్లేషించి బేరీజు వేస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మాట్లాడుతున్నానని వెల్లడించారు. మీరు చెప్పింది వింటానని, తాను సలహాలు ఇస్తానని అన్నారు సీఎం చంద్రబాబు. నేతలు మారితే ఓకేనని.. మారకుంటే ఆ విధంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కాస్త నవ్వుతూ సున్నితంగా హెచ్చరించారు.


ఎలాంటి మొహమాటానికి తావు లేదని తేల్చి చెప్పేశారు. కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమేకాదని, సొంత నియోజకవర్గంలో ఎవరు తప్పుచేసినా పక్కన పెడతానని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు మళ్లీ మళ్లీ గెలవాలన్నదే నా ఆశ అని, పార్టీలో నేతలంతా ఆ విధంగా ఆలోచన చేయాలని సూచన చేశారు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలుస్తామనే ధీమా వద్దని, గత ఎన్నికల్లో ఎక్కువ ఖర్చు పెట్టిన వాళ్లు కేవలం 11 సీట్లకు పరిమితమయ్యారని గుర్తు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడానికి కారణాలు తెలుసుకున్నారు అధినేత చంద్రబాబు. కొందరు విదేశీ పర్యటనలని చెప్పారు. మరికొందరు దేవుడి దర్శనానికి వెళ్తున్నామని సమాధానం ఇచ్చారని వివరించారు. నేతలు నియోజకవర్గాల ప్రజలకు దూరంగా ఉండటం సరికాదన్నారు.

ఆహ్వానితుల్లో 56 మంది హాజరుకాలేక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. ఆదివారం సమావేశానికి ఎంతమంది వచ్చారు? సంతకాలు పెట్టి ఎంతమంది వెళ్లారు? చివరివరకు ఎంతమంది ఉన్నారో తన వద్ద జాబితా ఉందని హెచ్చ రించారు. పార్టీ కార్యక్రమాలకు రానివారు నియోజకవర్గాల్లో ఏం తిరుగుతారు? ఏం పని చేస్తారని మండిపడ్డారు. మొత్తానికి కొందరు నేతలకు అధినేత రెండో హెచ్చరిక ఇచ్చారని అంటున్నారు.

# క్వాంటంతో మారనున్న ఏపీ...

**విజయవాడ - సూర్య వాస్తవం**

క్వాంటం వ్యాలీ.. సిలికాన్ వ్యాలీ తరహాలో ఏపీలో ఒక సరికొత్త సాంకేతిక విప్లవం! చంద్రబాబు నాయుడు ఆలోచనలతో, దేశంలోనే మొదటిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశోధన కేంద్రాలతో, స్టార్టప్‌లతో నిండిన ఈ వ్యాలీ.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలుపుతుందనడంలో సందేహం లేదు. దీని ద్వారా రాష్ట్రానికి ఎలాంటి లాభాలు చేకూరనున్నాయో చూడాలి.క్వాంటం వ్యాలీ.. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నోట పదే పదే వినిపించే మాట. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీ తయారు చేస్తామని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తుంటారు. రాబోయే రోజులన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌వే నంటున్న చంద్రబాబు.. హైదరాబాద్ హైటెక్స్ సిటీ నిర్మాణ సమయంలో ఐటీకి భవిష్యత్తు అని చెప్పానని.. ఇప్పుడు ఏఐదే భవిష్యత్తు అని అంటున్నారు. అప్పట్లో ప్రతి ఇంటికి ఓ ఐటీ ఉద్యోగి అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఓ ఎంట్రపెన్యూయర్, ఓ ఏఐ ఉద్యోగి అని పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జనవరి నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో ఐటీ, ఫార్మా, నిర్మాణ రంగం, వాణిజ్య రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు అమరావతిలో ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఏపీ ప్రభుత్వం ఉంది. భారతదేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ




హబ్.. అమరావతి క్వాంటం వ్యాలీ. 2026 జనవరి 1వ తేదీన అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించాలని భావిస్తున్నారు. 2031 నాటికి క్వాంటం టెక్నాలజీలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలపడమే లక్ష్యంగా 6,000 వేల కోట్లతో జాతీయ క్వాంటం మిషన్ ఏర్పాటైంది. అందులో భాగంగానే అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌లో దేశంలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ అయిన.. 156-క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్‌తో పనిచేసే ఎ౨౨ క్వాంటం సిస్టమ్ టూ ఏర్పాటు చేయనున్నారు. ఇదే గనుక వాస్తవ రూపం దాల్చితే భారతదేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ కానుంది. ఎల్ అండ్ టీ, ఐబీఎం, టీసీఎస్ సహకారంతో అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో విద్యా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమల కోసం ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయనున్నారు.. ౨ఊ సహకారంతో లైఫ్ సైన్సెస్, క్రిప్టోగ్రఫీ, మెటీరియల్స్ సైన్స్, ఎనర్జీ ఆప్టిమైజేషన్ వంటి రంగాలలో క్వాంటం అల్గారిథమ్‌లు, అప్లికేషన్‌లను అభివృద్ధి చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రీసెర్చ్ కోసం కేంద్రాలు, స్టార్టప్స్, ఐటీ కంపెనీల ఆవిష్కరణల్లో సహకారానికి ఇంక్యుబేషన్ సెంటర్లు, ఏఐ నిపుణుల తయారీకి ట్రైనింగ్ కేంద్రాలు, హైటెక్ ల్యాబ్స్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల కోసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ద్వారా.. క్వాంటం రీసెర్చర్స్, సైంటిస్టులు, ఇంజనీర్లను రాష్ట్రానికి ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే క్వాంటం రీసెర్చ్, డెవలప్‌మెంట్‌లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, ఫైనాన్సియల్ మోడలింగ్, హెల్త్ కేర్, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్‌లో అడ్వాన్స్ క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్లు తీసుకురానుంది.

మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీని రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. తొలివిడతలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యారంగం, పైలెట్ ప్రోగ్రాముల మీద దృష్టిపెట్టనున్నారు. రెండో దశలో క్వాంటం టెక్నాలజీ కమర్షియలైజేషన్, ఎక్స్‌పోర్ట్స్ మీద దృష్టి సారించనున్నారు. క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ కోసం ఏపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4000 కోట్లు కేటాయించనుంది. దీనితో పాటుగా జాతీయ క్వాంటం మిషన్ నుంచి కూడా కేంద్రం సహకారం అందించనుంది.

## ముస్లిం మైనారిటీలను మరచిన కూటమి ప్రభుత్వం

**- వైసీపీ గ్రీవెన్సు సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 1:** పండుగలకు తోఫా లేదు, హజ్ యాత్రకు ఇస్తామన్న లక్ష లేదు, దులహన్‌లకు పెండ్లికి లక్ష లేదు, 50 సంవత్సరాలకే పించిను లేదు, ఇస్లామిక్ బ్యాంక్ లేదు, ఇలా చెప్పుకొంటూ పోతే ఇంకా చాలా హామీలు ఉన్నాయనీ ఎద్దేవ చేశారు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్సు సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... కూటమి నాయకులు ఎన్నికల్లో తమ ప్రభుత్వం గెలిచిన వెంటనే మైనార్టీ సోదరులకు పండుగ తోఫాలు ఇస్తామన్న హామీ పవిత్ర పండుగలు వచ్చినా ఇవ్వలేదు, రాష్ట్రం నుండి హజ్ యాత్రకు హాజీలు వెళ్లి వచ్చినా హాజీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, అదే విధంగా ముస్లిం మైనారిటీల దులహన్ లకు ఏ షరతులు లేకుండా ఒక లక్ష రూపాయలు ఇస్తామని చెప్పినా ముస్లిం పెండ్లిళ్ల సీజన్ గడిచినా ఇప్పటి వరకు ఇవ్వలేదు, అదే విధంగా మైనారిటీలకు 50 సంవత్సరాకే పించిను ఇస్తామని, అదే విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇస్లామిక్ బాంక్ ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు ఆస్తులను తిరిగి తెస్తామని,రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ భూములను రక్షణ కల్పిస్తామని, ఎన్నికల సమయంలో కూటమి నాయకులు మైనార్టీ ఓట్లు కోసం అనేక హామీలు ఇచ్చారు, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా ఇప్పటి వరకు మైనార్టీలకు ఇచ్చిన హామీలలో పైన చెప్పిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు, అదేవిధంగా ప్రభుత్వ మైనార్టీ సంస్థలకు ఇప్పటి వరకు సభ్యుల నియామకాలు అసంపూర్ణగానే ఉన్నాయి, అసలు ఈ కూటమి ప్రభుత్వం మైనార్టీ ముస్లీం లకు మరిచి పోయిందా? అనే అనుమానం కలుగుతోంది. ఇక రాబోయే నెల రోజులు తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెల్లి గడచిన ఒక్క సంవత్సరం తమ ప్రభుత్వ పని తీరు తెలియజేసే తరుణంలో మైనార్టీల ఇండ్లకు వెళ్లిన సమయం లోనైనా ఎన్నికలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని ఆయన డిమాండు చేశారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**- ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూలై 01:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించిన ఈ సందర్భంగా పలువురు స్థానికులు రవాణాశాఖ మంత్రికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో శ్రీనివాస్ యాదవ్, సచివాలయ సిబ్బంది



**గుత్తి - సూర్య వాస్తవం, జూలై 1:** గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్య క్రమంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది పంచాయతీ సెక్రటరీ సంతోష్ కుమార్, ధర్మాపురం సెక్రెటరీ శాంతి వన్నెదొడ్డి, సచివాలయం సిబ్బంది, స్వర్ణలత, మౌనిక, మస్తాన్ ఇంటింటికి తిరిగి వృద్ధులకు, వికలాంగులకు ఉదయాన్నే పింఛను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోడీ శ్రీనివాస్ యాదవ్, సనగుండ్ల సూర్యనారాయణ యాదవ్, కోల్లె మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులును కలిసిన కునిగిరి నీలకంఠ



**ఆదోని - సూర్య వాస్తవం, జూలై 1:** విజయవాడ లోనీ ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాడు జరిగిన రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక వేడుకల్లో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివిఎన్ మాధవ్ అధ్యక్షతన రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రిని కలిసిన సంబేపల్లి మోడల్ స్కూల్ అధ్యాపకులు



**రాయచోటి - సూర్య వాస్తవం, జూలై 01:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని అల్లం వెయ్యి జిల్లా కేంద్రం పైన రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళ వారం సంబేపల్లి మండల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తోపాటు అధ్యాపకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ అభివృద్ధి పై చర్చించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు...

# ఇంటింటికీ టీడీపీని విజయవంతం చేయండి

**- ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది - 30 రోజుల్లో కాదు, 15 రోజుల్లోనే పూర్తి చేసి నెంబర్ వన్‌గా నిలుద్దాం**

**- చేసిన మంచిని, చేయబోయే అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలి - పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 1:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీలలోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలో మనం చేసిన అభివృద్ధి గురించి.. ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతి బురీత్ ఇన్ ఛార్జ్ దీనికి బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రతిరోజు 30ఇళ్లకు తగ్గకుండా వెళ్లి.. ప్రతి ఇంట్లో మూడు నుంచి ఐదు నిమిషాలు సమయం కేటాయించాలన్నారు. మనం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. అలాగే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ఆ విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే కూడా తెలుసుకోవాలని సూచించారు. డివిజన్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ఇందులో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే ఎక్కడెక్కడ మనం పర్యటించామన్నది.. పార్టీ ఇచ్చిన యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని పార్టీ నిశితంగా పరిశీలిస్తోందని దీనిని పార్టీ నాయకులు గమనించాలని సూచించారు. అలాగే పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జగన్ చెబుతున్న అబద్దాల గురించి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జీవిత కాలం అబద్దాలు చెబుతూనే ఉంటారని ఈ ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో తీసుకొచ్చారన్నారు. 8లక్షల 50 వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారన్నారు. మన జిల్లాలో 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. రాప్తాడులో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో రేమండ్ పరిశ్రమను తీసుకొచ్చారని దీని ద్వారా 5వేల మందికి ఉపాధి కూడా కల్పించాలన్నారు. గత ఐదేళ్లలో రౌడీ షీటర్, గంజాయి వంటి వాటితో క్రైమ్ రేట్ ఏ విధంగా ఉంది.. ఇప్పుడు వాటిని పూర్తిగా నియంత్రించి నేరాలను ఎలా తగ్గిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల సంక్షేమం కోసం 45 వేల కోట్లు కేటాయింపులు వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను మంజూరు చేస్తాం

**- ఎమ్మెల్యే సునీత**



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూలై 1:** రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని బుక్కచెర్ల గ్రామపంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలోని వీధుల వెంట తిరిగుతూ ఇంటింటికి వెళ్లి పెద్దలను వృద్ధులను పలకరించారు. టిడిపి నాయకులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రూ.15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి పరామర్శించి పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా అది మార్చడానికి అనుమతులు అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాప్తాడు నియోజక వర్గంలోనే 46, 628 మందికి ప్రతి నెల రూ.21కోట్లు అందిస్తున్నామని చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద రూ.40కోట్లు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశాము. పిల్లలకు రూ.5 కోట్లు విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశా మన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్‌ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణమ్మ, తాసిల్దార్ విజయకుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ మల్లికార్జున, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ బైటీని ప్రసాద్, ఎంపీటీసీ జాఫర్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ మరూరు, గోపాల్, వాసుదేవ రెడ్డి, చెన్నయ్య, బ్రహ్మానందరెడ్డి, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఫోన్ నెంబర్ల బ్రోచర్ల ఆవిష్కరణ

**- ఏ సమస్య ఉన్నా 8977769871 కి కాల్ చేయండి**

**- 24 గంటలు రోగులకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి : ఎమ్మెల్యే దగ్గుపాటి**




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 1:** అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నిత్యం వందలాది మంది రోగులు, వారి అటెండర్లు వస్తుంటారు. అయితే అక్కడ ఓపీ దగ్గర నుంచి అడ్మిషన్, డిశ్చార్జిల వరకు ఎక్కడికి వెళ్లాలి. ఎవర్ని అడగాలి వంటి వాటి మీద అవగాహన లేక చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం, అపరిశుభ్రత, డబ్బులు అడగటం వంటివి కూడా ఎదురవుతుంటాయి. అయితే ఇలా సమస్యలు వచ్చినప్పుడు ఎవర్ని సంప్రదించాలని తెలియదని అందుకే ప్రత్యేకంగా ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారిని సంప్రదించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం ఒక కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేసినట్టు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్లను ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆసుపత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ ఆత్మారామ్, ప్రొఫెసర్ శ్రీనివాస శౌరి, వైద్యులు సౌజన్య కుమార్, శివ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, సమాచార వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 8977769871 కి కాల్ చేయాలన్నారు. ఇది మీకున్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఏవైనా ఫిర్యాదులు ఉన్నా స్వీకరిస్తారని చెప్పారు. 24 గంటలు రోగులకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గించకుండా చేయాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాసుపత్రి యాజమాన్యం దీనిని తీసుకొచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. దీనిపై ఆసుపత్రిలో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## టీడీపీ సభ్యత్వం ద్వారా ప్రమాద భీమా మంజూరు

**రాప్తాడు - సూర్య వాస్తవం, జూలై 1:** ఊహించని ప్రమాదాలు ఎదురై కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయినప్పుడు టిడిపి సభ్యత్వం వలన కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ మే 6 న కూడేరు - సింగంపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా మంజూరు అయ్యింది. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మృతురాలి కుమార్తె స్వాతికి రూ.5 లక్షలు చెక్కును అంద జేశారు. అలాగే ఆ డబ్బును స్వాతి పేరు మీద డిపాజిట్ చేశారు. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖం కష్టంలో ఉన్న ఆ కుటుంబానికి ఈ పరిహారం కొంతవరకు ఆర్థిక సమస్యలను తీరుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం తీసుకోవాలి అని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎప్పటికీ మరువలేమన్నారు.



## మాట నిలబెట్టుకున్న టీడీపీ ప్రభుత్వం

**- టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు**

**- తొలి సంవత్సరంలోనే క్రైస్తవులను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూలై 01:** రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తొలి సంవత్సరంలోనే క్రైస్తవులకు ఇచ్చిన వాగ్దాన్ని నెరవేర్చారని రాయదుర్గం క్రైస్తవ సంఘాలు వర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ సంవత్సర కాలములో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్స్ కు 7 నెలల గౌరవ వేతనం ఒక్కొక్కరికి 35 వేలు అకౌంట్ లో వేసాడని, విదేశీ విద్య క్రై స్తవ పిల్లల కు ఒక్కొక్కరికి 20 లక్షలు ఇస్తున్నడని, క్రై స్తవులు జెరూసలేం యాత్ర కు సబ్సిడీ 60 వేలు ఇస్తున్నారని, క్రై స్తవులు వ్యాపారం చేసుకోవడానికి 1 లక్ష సబ్సిడీ ఇస్తున్నార ని, పాస్టర్స్ కు మ్యారేజ్ లైసెన్స్ రెన్యూవల్ 3 సంవత్సరాలు నుండి 10 సంవత్సరలకు పెంచరని, బడులకు పోయే క్రై స్తవ విద్యార్థులకు 16 కోట్ల 59 లక్షలు ఇచ్చారని, క్రై స్తవులు క్రిస్మస్ జరుపుకోవాడానికి గతంలో జగన్ జిల్లాకు 30 వేలు ఇస్తే చంద్రబాబు 2 లక్షలు ఇచ్చారని, గుంటూరు లో క్రై స్టవులకు మరియు పాస్టర్స్ పంక్షన్స్ జరుపుకోవడానికి రెండు ఎకరాలలో 20 కోట్ల తో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తున్నరని తెలిపారు. గతంలో జగన్ ముఖ్య మంత్రిగా ఉండి క్రైస్తవ బిడ్డను అని చెప్పి, క్రిస్టియన్ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి క్రైస్తవలను నట్టేట ముంచాడని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, బసవరాజు, అధ్యక్షులు, హరి కృష్ణ ఉపాదక్షులు, వెంకటంపల్లి సురేష్ సెక్రెటరీ, పి.సతీష్ డానియల్ ట్రెజరర్,జాన్ పాల్, హిరేహల్ కన్వీనర్, ప్రసాద్ కనెకల్ కన్వీనర్ తమాస్, కృప, జాన్సన్, గౌరవ సలహాదారుడు, విజయ్, ఇస్సాక్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యు వ్యాధిపై అవగాహన సదస్సులు

**- బాలగంగాధర్ తిలక్ పాఠశాలలో**

**సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన వైద్యాధికారులు**



**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూలై 01:** రాయదుర్గం పట్టణంలోని బాల గంగాధర్ తిలక్ స్కూల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన సదస్సులను రాయదుర్గం వైద్యాధి కారులు నిర్వహించారు. అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అర్బన్ వైద్యాధికారి యశ్వంత్ కుమార్, ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఈ సందర్భంగా వైద్యాది కారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి. జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు రాయదుర్గం అర్బన్ వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్, డాక్టర్ అజారాన్ ఆధ్వర్యంలో ఈరోజు బాలగంగాధర్ తిలక్ హైస్కూల్‌లో డెంగ్యూ మాసోత్సవం జూలై నెల సందర్భంగా విద్యార్థులకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ వలన వస్తుంది కావున ఇది మంచి నీళ్లలో పెరుగుతుంది. అందువలన ప్రతి ఒక్కరూ వారానికి ఒక్కసారి నీరు నిలువ ఉంచుకున్న తొట్టెలను, డ్రమ్ములను, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, శుభ్రపరచి ఆరబెట్టి నీర నిల్వ ఉంచుకోవాలని మరియు వాటిపై మూతలు ఉంచుకోవాలని సూచించడం జరిగినది. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని, సాయంత్రం సమయంలో వేపాకు పొగ వేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నదని, డెంగ్యూ దోమ పగటిపూట కుట్టుతుంది అని విద్యార్థులకు, ప్రజలకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయినా మలేరియా సూపర్వైజర్స్ ఎర్రి స్వామి, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దవటం అభివృద్ధి కోసం ఇన్‌చార్జి మంత్రి సబితమ్మతో చర్చలు



**సిద్దవటం - సూర్య వాస్తవం, జూలై 01:** సిద్దవటం మండలం అభివృద్ధి కోసం కడప జిల్లా ఇంచార్జి మంత్రి గారైన సబితమ్మతో చర్చించినట్లు పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని వివిధ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై మంత్రితో విస్తృతంగా చర్చించామన్నారు. ఈ విషయంపై ఇంచార్జి మంత్రి సబితమ్మ స్పందించి సిద్దవటం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తాము అంకితభావంతో పనిచేస్తామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నేతృత్వంలో మండల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా పని చేయాలని ఆమె సూచించినట్లు ఆయన తెలిపారు.

## గూగూడులో డ్రోన్లతో నిఘా...!

**- ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఎస్పీ చర్యలు**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 1:** నార్పల మండలం గూగూడులో భక్తులకు అసౌకర్యం, ఇబ్బందులు కల్గ కుండా ఉండేలా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. డ్రోన్లు ఎగురవేసి కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల పరిసరాలలో భక్తుల తాకిడిని పర్యవేక్షించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్, నేరాల నియంత్రణల కోసం డ్రోన్‌ల ద్వారా ప్రత్యేక నిఘా వేశారు.

# 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాదా..!

**- జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం**

**- 46, 4, 37వ డివిజన్లలో పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు, ఇతర ముఖ్య నాయకులు**

**- 76 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న కష్టం చూడాలన్న దగ్గుపాటి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 1:** వైసీపీ ని 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 76 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతుంటే ఆయన మాత్రం రీకాలింగ్ అంటూ విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. అనంతపురం నగరంలోని పలు కాలనీల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 46, 4, 37 వ డివిజన్లలో ఆయన ఇవాళ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీల్లో ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్తూ పింఛన్ దారుల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అర్బన్ నియోజకవర్గంలోని 22,600 పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 2లక్షల 80 వేల మందికి 125 కోట్ల రూపాయల పింఛన్లు ఒకటవ తేదీన ఇంటి వద్దకు వచ్చి అందజేస్తున్నామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైతే సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని గాడిలో పెడుతున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చావా, ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా అంటూ జగన్ ని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ఐదు కీలక హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. పోలవరాన్ని నువ్వు పక్కన పెడితే ఏడాదిలోనే 14 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి.. మళ్లీ ఆ ప్రాజెక్టుకు ఊపిరి పోశారన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడితే ఈ సంవత్సర కాలంలోనే 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజధానిని నిర్మిస్తున్నారన్నారు. 76 ఏళ్ల వయసులో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టం పడుతుంటే జగన్ మాత్రం విషం చిమ్ముతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు సంసిద్ధం







**శాంతిపురం - సూర్య వాస్తవం, జూలై 01:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల కుప్పం పర్యటనకు సంబంధించి అధికార యంత్రాంగం పగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యవేక్షించారు. శాంతిపురం మండల పరిధిలోని తులసి నాయన పల్లి వద్ద సీఎం పాల్గొనే బహిరంగ సభా ప్రాంగణాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. సభా వేదిక గ్యాలరీ నిర్మాణ పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి సునాయాసంగా దిగేందుకు తుమ్మిసి రోడ్డు సమీపంలో హెలిపాడ్ నిర్మాణం చేపట్టారు. కడపల్లి పంచాయతీ తిమ్మరాజు పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేపథ్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పుకోవడానికి "తొలి అడుగు" అనే కార్యక్రమం ద్వారా కుప్పం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తిమ్మరాజు పల్లెలో పర్యటించి అక్కడి ఏర్పాట్లపై నేతలకు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం బహిరంగ సభ, గ్రామ పర్యటన తదితర అంశాలపై నేతలతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు అభివృద్ధి, సంక్షేమం, అమలుపై శాఖల వారిగా నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడ పిడి వికాస్ మర్మత్, ఆర్డిఓ శ్రీనివాసరాజు, మాజీ ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులు నేతలు భాష్యం విశ్వనాథ నాయుడు, అన్ని శాఖల అధికారులు, నేతలు పాల్గొన్నారు.

**సిఎం తొలిరోజు పర్యటనలో చిన్నమార్పు :** ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనలో చిన్న మార్పు చోటు చేసుకుంది. మంగళ బుధ వారాలలో కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించాల్సి ఉంది.కానీ ఆయన తూర్పుగోదావరి జిల్లాలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో ఆయన బుధవారం ఉదయం ఒకరోజు పర్యటనకు కుప్పం రానున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సభా వేదిక, హెలిపాడ్, గ్రామ పర్యటనలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ నేతలతో కలిసి పరిశీలించారు.

## రెండు నెలలవుతున్నా

# రైతుల ఖాతాలో జమవ్వని వరి డబ్బులు

**- ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని రైతుల ఖాతాలో డబ్బును జమ చేయాలి**

**- ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి నాగార్జున**



**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూలై 01:** రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలు గడిచిన ఇంతవరకు రైతులు ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదని సిపిఐ కార్యదర్శి నాగార్జున వాపోయారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ.. బొమ్మనహాల్. కనేకల్ మండలాల్లో ప్రభుత్వం వరి కొనుగోలు చేసింది కొనుగోలు చేసి దాదాపు రెండు నెలలు అవుతుంది. కొనుగోలు చేసిన డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదు రైతులు చాలా ఆవేదన చెందుతున్నారు. బొమ్మనహల్ మండలంలో శ్రీధర గట్ట గ్రామంలో 53 టన్నులు కొనుగోలు చేశారు. దాదాపు 45 మంది రైతులు అదేవిధంగా ఉద్దేహాలు 765 టన్నులు కొనుగోలు చేశారు. రైతుల 75 మంది మొత్తం బొమ్మనహాలు 1268 టన్నులు కొనుగోలు చేశారు దాదాపు 120 మంది రైతులు అదేవిధంగా కనేకల్ మండలంలో 280 మంది రైతులు 64227 బ్యాగులు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు 69602656 ఇలా కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. కావున వీరికి అమ్మిన సొమ్ము వెంటనే ప్రభుత్వం అందించాలి ప్రస్తుత పరిస్థితుల్లో రైతు కుటుంబాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. అప్పులు తెచ్చి పంట పొలాలకు పెట్టుబడులు పెట్టుకున్న రైతులు అప్పులు తీసుకున్న చోట సమాధానాలు చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. రెండు నెలల నుండి కార్యాలయాల చుట్టూ సొసైటీలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతునే ఉన్నారు అయిన ప్రభుత్వంలో చలనం లేదు ఒకపక్క రబీ సీజన్ అయిపోయింది. ఖరీఫ్ సేద్యంపనులు చేపడుతున్నారు. విత్తనాలకు ఎరువులకు ఇతర పనులకు డబ్బులతో కూడుకున్న సమస్యలు కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం వెంటనే బకాయిలు రైతుల ఖాతాలో జమచేయాలి. రైతులు తమకు రావలసిన అమ్మిన డబ్బులు వస్తాయని ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలనీ బొమ్మనహల్ మండలం రైతు కేంద్రం ఎదుట రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. రైతుల ఖాతాలో సొమ్ము జమ కాకపోతే దశలవారీగా ఉద్యమాలు చేయడానికి సంఘం పిలుపునిస్తాయి. తక్షణమే అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వెంటనే రైతుల ఖాతాలో సొమ్మును ఉద్యమ చేసే లాగా చూడాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ మండలం రైతులు తిమ్మప్ప, రామాంజనేయులు పెద్దిరెడ్డి, ఆనందు, ఉపేంద్ర బసవరాజు, సుధాకర్, వన్నూరుస్వామి తిమ్మప్ప, లింగారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టక్కోలులో పొలం పిలుస్తోంది



**సిద్దవటం - సూర్య వాస్తవం, జూలై 01:** సిద్ధవటం మండలం లోని టక్కోలు రైతు సేవా కేంద్రంలో గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించామన్నారు. జింక్ సల్ఫేట్, జిప్సం 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు లూజు విత్తనాలను కొనుగోలు చెయ్యవద్దని సూచించారు. వరి ప్రధాన పంట కాబట్టి ఉత్తమ యాజమాన్య పద్ధతులు వివరించామన్నారు. వరి నారు నాటుటకు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలని రైతులకు సూచించామన్నారు. రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందన్నారు. అలాగే కాలి బాటలు, నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగిందన్నారు. 80 శాతం సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

# మాజీ సీఎం పర్యటనను ఆపలేరు

## -మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య




**నాయుడుపేట- సూర్య వాస్తవం, జూలై 01:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు అనేక అడ్డంకులు సృష్టిస్తున్న కూటమి నాయకులు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీ వయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణ ంలోని మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లా ప్రజలకు ఎప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది తప్ప ఇబ్బంది పెట్టబోదని తెలియజేశారు.నెల్లూరు సెంటర్ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మూలాఖత్ చేసేందుకు జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని చెప్పారు.ఈ నెల 3వ తేదీ న తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరుకు వస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్.డి.సి.సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వై సి పి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసిపి జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, వైకాపా పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వై సి పి మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి,పోలవరం రెడ్డి శేఖర్ రెడ్డి,జెడ్పిటిసి సన్నం ప్రస్మిల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,కౌన్సిలర్లు ధార రవి,పాపారెడ్డి చంద్రారెడ్డి, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నేతకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట- సూర్య వాస్తవం, జూలై 01:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసిపి నాయకులతో కలిసి నివాళు లర్పించారు. శేషారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం కన్ను మూశారు. సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట పట్టణ వైసీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డితో కలిసి అగ్రహార పేటలోని శేషారెడ్డి నివాసానికి చేరుకొని శేషారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శేషారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,కౌన్సిలర్లు షేక్ షబ్బీర్,పాపారెడ్డి చంద్రా రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులను కలిసిన కాపు రామచంద్రరెడ్డి



**ఆదోని - సూర్య వాస్తవం, జూలై 1:** విజయవాడలోనీ ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాడు జరిగిన రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక వేడుకల్లో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు కాపు రామచంద్ర రెడ్డి బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ పి.వి.ఎన్ మాధవ్ అధ్యక్షతన రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైలు ప్రయాణికుడిపై సిపిఎం స్టేషన్‌లో దాడి



**మదనపల్లె -సూర్య వాస్తవం, జూలై 1:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలం, సిటిఎం రైల్వే స్టేషన్లో ప్రయాణికుడు పై మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కదిరి రైల్వే ఎస్సై రహీం, మదనపల్లి జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా, కళ్యాణ దుర్గానికి చెందిన నరసింహ 53, రైలులో తిరుపతి నుండి అనంతపురంకు ప్రయాణం చేస్తుండగా, మార్గమధ్యంలోనే మదనపల్లి మండలం సిపిఎం రైల్వే స్టేషన్ వద్దకు రైలు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు సీటీఎం రైల్వే స్టేషన్ లో రైలు ప్రయాణికుడు నరసింహ మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అంతటితో ఆగకుండా రైలు పట్టాలపై రెండవ ప్లాఫారం రైలు పట్టాలపై పడేసి వెళ్లారు. రైల్వే సిబ్బంది రక్తపు మడుగులో పడివున్న నరసింహాను గుర్తించి 108 లో చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్స లు అందించారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉంది.



## సంక్షేమాన్ని ఇంటింటా చాటండి : ఎమ్మెల్యే విజ్ఞప్తి

**పెళ్లకూరు-సూర్యా వాస్తవం, జూలై 1:**"ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ఇంటింటా చాటండిఅని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ టిడిపి నేతలకు, కార్యకర్తలకు సూచించారు.సూళ్లూరుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" ట్రైనింగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు.అమలులో ఉన్న పథకాలను ప్రజలకు వరించడం ద్వారా ప్రభుత్వ విశ్వసనీయతను బలోపేతం చేయవచ్చని చెప్పారు. ఈ అభివృద్ధి ప్రయాణాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని ఆమె స్పష్టం చేశార్శు.కార్యక్రమంలో టిడిపి నేత తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ టిడిపి కార్యదర్శి ఏ . జి కిషోర్, టిడిపి నేతలు కొక్కు శంకరయ్య, రఫీ, సెల్వం, ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి, వాకిచెర్ల రమేష్, రత్నయ్య, ఉచ్చూరు శ్రీనివాసులు, అలవల శ్రీనివాసులు, సుజాత, సంచి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష..

### - రూ. 25 వేలు జరిమాన



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం, జూలై 1:** మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో ముద్దాయికి కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష ,రూ. 25 వేలు జరిమాన శిక్ష ఖరారు చేసింది.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు .నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాసరెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమ ర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్‌ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్న లను ఎస్పీ అభినందించారు.ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి .వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హానీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.

## యువత భవిష్యత్తుపై చర్చ

### - కేంద్ర యువ వ్యవహారాలు, క్రీడాశాఖలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమం
### - ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి-సూర్య వాస్తవం, జూలై 01:** దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల మంత్రులతో కలిసి యువత భవిష్యత్తుపై చర్చ జరిగిన వికసిత్ భారత్ అంబాసడర్స్-యువ కనెక్ట్ వీడియో కాన్ఫరెన్స్ లో మంగళవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ,,,, యువతలో నాయకత్వ లక్షణాలు, పౌర బాధ్యతపై చురుకైన పాత్ర పోషించే అంశాలపై దృష్టి పెట్టామని వికసిత్ భారత్ - 2047 దిశగా యువతను ప్రేరేపించేందుకు కూటమి ప్రభుత్వం కీలక ముంద డుగు వేసిందని ఆయన చెప్పారు.రాష్ట్రంలో యువతకు సంబంధించిన కార్యక్రమాలు విజయ వంతంగా అమలు చేయడానికి సహకరిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. యువ వ్యవహారాలు, క్రీడల పోటీల విషయంలో కీలక ముంద డుగులో ఆంధ్రప్రదేశ్ ఉందని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### - రాయచోటి మండల తహశీల్దార్ నరసింహా కుమార్



**రాయచోటి-సూర్య వాస్తవం,జులై01:** ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని రాయచోటి మండల తాసిల్దార్ నరసింహ కుమార్ అన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ విఆర్ఓల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో మండలపరిధిలోని అబ్బవర, కాటిమానకుంట (వరిగ విలేజ్) మాసాపేట, రాయచోటి, ఎండపల్లి,శిబ్యాల, చెన్న ముక్కపల్లి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తనకింది స్థాయి అధికారులు రెవిన్యూ ఇన్స్పెక్టర్,సర్వేయర్స్, వీఆర్వో లను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులకు పింఛన్లు ఇవ్వడంలో ఎటువంటి ఆలస్యం చేయకూడదన్నారు. రాయచోటి మండల పరిధిలో ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అక్రమణలకు గురైన ఒక సెంటు భూమి కూడావదలకుం డా కాపాడే బాధ్యత తీసుకో వాలన్నారు.ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు గుర్తించి వెంటనే స్వాధీన పరచుకోవాలనితనసిబ్బందిని. తాసిల్దార్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు మండలం లోనేపరిష్కరించాలనిమండల స్థాయి దాటి జిల్లా స్థాయి వరకువెళ్లకుండాపరిష్క రించాలన్నారు. కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణం నిలిపే వైద్యవృత్తి ఎంతో గొప్పది

### - ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

**చెన్నూరు-సూర్య వాస్తవం,జూలై 1:** ఎన్నో రకాల జబ్బులతో ఇబ్బందులతో ప్రాణాలను అరిచేతుల పెట్టుకొని వచ్చే రోగులకు, మేమున్నాము అంటూ భరోసా ఇచ్చి వారికి ఇలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయో తెలుసుకొని ఆ జబ్బుకు తగిన వైద్యం చేసి వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు పరిష్కరించడమే కాకుండా, వారి మానసిక స్థితి కూడా మెరుగుపడేలా చేయడమే వైద్యవృత్తి అని ప్రాణం నిలిపే వైద్య మృతి ఎంతో గొప్పదని సామాజిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సతీష్ అన్నారు. మంగళవారం స్థానిక సి హెచ్ సిలో వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి ఆయన ప్రపంచవ్యాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి వైద్యులకు పంచి పెట్టడం జరిగింది. సమాజంలో వైద్య వృత్తి ఎంతో గొప్పదని ఆసుపత్రికి వచ్చే రోగి సమస్యలు విని వారికి ఏ విధంగా చికిత్స అందించాలో ఆ విధంగా ఆ రోగికి చికిత్స అందించినప్పుడు అతను పొందే సంతోషం వెలకట్టలేనిదని ఆయన అన్నారు. ఎన్నో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ వచ్చే రోగుల సంఖ్య అధికమని అలాంటి వారిని నవ్వుతూ పలకరించి వారి సమస్యను తెలుసుకుని వారికి చికిత్స అందించడం, వారిలో ఉన్న ఆందోళనలను తొలగించడం మంచి మనసుతో వారిని చిరునవ్వుతో పలకరించి వారికి చికిత్స అందించాలని ఆయన డాక్టర్లకు సూచించడం జరిగింది. అందుకే దేవుని తర్వాత వైద్యులకు చేతులెత్తి నమస్కరిస్తారని అంతటి మహోన్నతమైన వృత్తి వైద్యవృత్తి అని డాక్టర్లు, సిబ్బంది రోగి పట్ల ప్రేమ కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్, డాక్టర్ శివ, డాక్టర్ శిరీష, డాక్టర్ ఈర్షద్, డాక్టర్ హర్షిత, డాక్టర్ చందన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## 28వ రోజుకు చేరుకున్న
# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

- మద్దతు తెలిపిన ఐటి యుసి డివిజన్ కన్వీనర్ జి.కృష్ణ మూర్తి
- కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలి



**మదనపల్లి -సూర్య వాస్తవం, జులై 1:** మదనపల్లె మునిసి పాలిటిలోమున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె 28వ రోజుకు చేరుకుంది. మంగళవారం జేపీసీ నాయకులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె కు ఐటియుసి డివిజన్ కన్వినర్ జి. కృష్ణ మూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే సమ్మె లో కార్మికులతో కలసి కూర్చొని ప్రభుత్వ వైఖరిని ఎండ గట్టడం తో పాటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ... 28 రోజులుగా మదనపల్లెలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె పట్ల రాష్ట ప్రభుత్వం స్పందించక పోవడం దారుణం అన్నారు. ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ టెక్నికల్ కార్మికులకు 29, 200 రూపాయలు, నాన్ టెక్నికల్ కార్మికులకు 24500 జీతాలు ఇవ్వాలని కార్మికుల న్యాయమైన డిమాండ్లు సమంజసమైనవన్నారు. వాటిని ప్రభుత్వం నెరవేర్చకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కార్మికులకు చాలి చాలని జీతాలు ఇస్తున్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేయడం తగదన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైన కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కారం చేయని పక్షంలో రానున్న రోజులలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు ఎస్ కె రెడ్డెప్ప, బాబు, గోపాల కృష్ణ, నాగరాజు, సజాద్, కుమార్, మహేష్ ఏం ఎస్ కన్నయ్య, రాజేశ్వరి, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట...

**బి.కొత్తకోట, జూలై 1 సూర్య వాస్తవం :** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి మొటుకు శివ అన్నారు. మంగళవారం బి. కొత్తకోట మండలంలోని మొటుకు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, వైపు పరుగులు తీస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దుల రెడ్డి, టీడీపీ నాయకులు ఆనంద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి



**బి.కొత్తకోట- సూర్య వాస్తవం,జూలై 1 :** జనసేన పార్టీ గ్రామస్థాయిలో బలోపేతానికి పార్టీ నాయకులు అందరూ కృషి చేయాలని తంబళ్లపల్లె నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ పేర్కొన్నారు. మంగళవారం బి. కొత్తకోట మండల జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్ రాయల్ జన్మదిన సందర్భంగా బి. కొత్తకోట జ్యోతి బస్టాండ్‌లో కేక్ కట్ చేసి పంచిపెట్టి, అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్,బి. కొత్తకోట మండల సీనియర్ జనసేన నాయకులు చింతల కిరణ్ రాయల్, కురబలకోట మండలం శెట్టి రాజేష్, తంబళ్లపల్లి మండల సీనియర్ నాయకులు ఎద్దుల నరసింహులు, పీటీఎం మండలం మండలాధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షుడు సెల్ షాప్ సూరి, బి. కొత్తకోట మండల ఉపాధ్యక్షులు తిరుమల మనోహర్ రాయులు, బి. కొత్తకోట మండల సీనియర్ నాయకులు వికటకవి నాగేంద్ర రాయల్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.


## వైయస్ షర్మిల చొరవతో
# కాంగ్రెస్ పార్టీ బలోపేతం...

- పార్టీ అధ్యక్షురాలు జిల్లాల పర్యటనలతో స్థానిక నేతల మధ్య సమన్వయం పెరిగింది
- షర్మిలమ్మ రాష్ట్ర పర్యటనతో పార్టీకి నూతన జవసత్వాలు ఖాయం
- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె . బాషా




**మదనపల్లి -సూర్య వాస్తవం, జులై 1:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై యస్ షర్మిల ప్రత్యేక చొరవ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని జిల్లాల పర్యటనలతో స్థానిక నేతల మధ్య సమన్వయం పెరిగడం తో పాటు పార్టీకి నూతన జవసత్వాలు నింపు తున్నారని కితాబు నిచ్చారు. రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ రాష్ట్ర పర్యటన లతో పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహం నింపారని శుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్పూర్తి తో తాము సైతం పార్టీ బలోపేతం చేయడం పైన ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. ప్రజల సంక్షేమం కోసం పార్టీ భవిష్యత్తు కోసం కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకోంటూ రానున్న ఎన్నికలకు పార్టీ ని సమాయాత్తం చేసే దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కి పూర్వ వైభవం తీసుకు రావడం కోసం 2482 కిలో మీటర్లు ఆమె పర్యటించి భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ శ్రేణులను చైతన్య పర్చడం అభినంద నీయం అన్నారు. ఏపీ సీసీ అధ్యక్షురాలు గా వై యస్ షర్మిలా రెడ్డి ప్రజా యాత్ర లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. షర్మిల పర్యటనల స్పూర్తితో పార్టీని అభివృద్ధి వైపు నడిపించడానికి పునరంకితమవుతామని పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వర్గీయ డాక్టర్ వైయస్సార్ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని వైద్య సేవలో పేదలకు తమ వంతు సహాయ సహకారాలను కొనసాగిస్తామని ప్రకటించారు.

## జగన్‌ను కలిసిన వైసీపీ యువజన అధ్యక్షులు



**నాయుడుపేట- సూర్య వాస్తవం జూలై 01:** తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం జరిగిన యువజన విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గూడూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఎలా ఉన్నాడు అంటూ ఆయన క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారని సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టను పెంచేలా కష్టపడి పని చేయాలని సూచించారన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా అందరినీ మరోసారి కలుస్తానని చెప్పారన్నారు.

## నేషనల్ హైవే బాధితులకు
# ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

- అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ సర్వీస్ రోడ్లు వెంటనే పూర్తి చేయాలి
- మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులు



**చెన్నూరు - -సూర్య వాస్తవం, జులై 1:** చెన్నూరు కొత్త రోడ్డు జాతీయ రహదారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించి బాధితులను ఆదుకోవాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తాహాశిల్దార్ సరస్వతిని కోరడం జరిగింది. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వస్తువులు కూడా పూర్తి అయ్యే విధంగా జాతీయ రహదారి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని వారి ఈ సందర్భంగా సమావేశంలో చర్చించడం జరిగింది. సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్సికి) నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి భవనాలు నిర్మించి ఇప్పటికీ ప్రారంభం చేయలేదని వెంటనే సిహెచ్ సి ని ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని పలువురు ప్రజాప్రతినిధులు తీర్మానించారు. చెన్నూరు ఎంపీడీవో సవా భవనంలో మంగళవారం రోజు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల వైద్యాధికారి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సిహెచ్సి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు మూడు నెలల వ్యవధిలో పూర్తిచేసి భవనాలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అలాగే జిల్లా వైద్యాధికారి అనుమతితో పనులు పూర్తి చేస్తామని చెప్పారు.సమావేశంలో తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ రేషన్ కార్డులలో ఎటువంటి తప్పులు దొర్లిన సరిచేసుకునేందుకు అవకాశం కలగని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల విద్యాధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే కార్యక్రమం జరుగుతుందని, కొత్త గాంధీ నగర్ లో పాఠశాలవిద్యార్థుల సౌకర్యం కోసం అక్కడే ఉన్న ప్రభుత్వ స్థలం పాఠశాలకు కేటాయించాలని తాసిల్దారును కోరారు. ఆర్డబ్ల్యుఎస్ఏఈ ఉమామహేశ్వరరావు రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం పుష్కలంగా ఉందని ఎక్కడా ఎటువంటి సమస్యలు లేవన్నారు. ఉపాధి హామీ ఏపీఓ శైలజ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ నిధులతో రెండు కోట్ల 70 లక్షల పనులు చేపట్టామన్నారు. రైతులు ఎవరైనా పండ్లతోటల పెంపకంపై శ్రద్ధ ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పంట పొలాల్లో గట్లకు టెంకాయ చెట్లు నాటుకునేందుకు అవకాశం ఉందని వివరించారు. గోకులం షెడ్ల ఏర్పాటు చేసుకుని రైతులు ఈ పథకాని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ మినిల్ కుమార్ మాట్లాడుతూఈ ఏడాదికాను10 96 ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని నారని, కనుపర్తి లేఔట్ లో 726 ఇళ్లకు గాను 132 పూర్తయ్యాయని 586 పెండింగ్లో ఉన్నాయని చెప్పారు . పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ చెన్నూరు సచివాలయం ఒకటిలో ఆధార్ కేంద్రాన్ని ప్రారం భించాలని, సచివాలయ అధికారులు తగు సమ యపాలన పాటించాలని కోరారు . అలాగే చెన్నూరు కొండపేట బ్రిడ్జి సమీపంలో ఇసుక తరలింపు పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ మండలానికి గాను 9.8 లక్షలతో డ్రోన్ మంజూర అయిందని 90% సబ్సిడీతో ఎవరైనా రైతులు పొందవచ్చు అన్నారు .కెసి కెనాల్ ఏఈ గంగిరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నీరు అందించే విషయంపై ఈనెల మూడో తేదీన నంద్యాలలో సమావేశం జరుగుతుందన్నారు. అలాగే ఒక కోటి 20 లక్షలకుకేసీ కాలువ పనులుచేపట్టనున్నట్లు వివరించారు . విద్యుత్ శాఖ ఏఈ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ప్రభుత్వ విద్యుత్ ఉచితంగా అందిస్తున్నామన్నారు.ఆర్ డి హెచ్ స్కీం కింద త్రీఫేస్ విద్యుత్తును, కొన్ని విద్యుత్తు సమస్యలను నెలలోపు పూర్తి చేస్తామని వివరించారు . జాతీయ రహదారి అధికారి సాయి రెడ్డి మాట్లాడుతూ హైవేపై ఉన్న సమస్యలను మూడు నెలల్లోపు పూర్తి చేస్తామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుతూ అధికారులతో పాటు ప్రజాప్రతితులు భాగ స్వామ్యంతో గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు చేసుకొని ఆరోగ్యకరమైన మండలంగా తీర్చిదిద్దుకుందామని వివ ంచారు. ఈ సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ , ఎంపీడీవో కిరణ్ మోహన్రావు, అలంఖాన్ పల్లి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ బుజ్జన్న, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల చలపతి, డైరెక్టర్ కొండాల చెన్నయ్య ,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ గోదిన శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జగన్‌ను కలిసిన వైసీపీ యువజన అధ్యక్షులు పాలేటి నాగార్జున



**నాయుడుపేట- సూర్య వాస్తవం జూలై 01:** తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం జరిగిన యువజన విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సూళ్లూరుపేట నియోజ కవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు, నాయు డుపేట మున్సిపల్ కౌన్సిలర్ పాలేటి నాగార్జున మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగన్ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎలా ఉన్నాడు అంటూ ఆయన క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారని పాలేటి నాగార్జున తెలిపారు.నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టను పెంచేలా కష్టపడి పని చేయాలని సూచించారన్నారు.జిల్లాల పర్యటనలో భాగంగా అందరినీ మరోసారి కలుస్తానని చెప్పారన్నారు.

## జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**నాయుడుపేట- సూర్య వాస్తవం, జూలై 01:** తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్‌కు నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగు యువత నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. మంగళ వారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంలో నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరంతెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, నాయుడుపేట పట్టణతెలుగు యువత నాయకులు అందిలి పోలయ్య యాదవ్, ఇనుగుంట సుధీర్ యాదవ్ తదితరులు నరసింహ యాదవ్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

- ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం
- అందుకే మాది మంచి ప్రభుత్వం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు -సూర్య వాస్తవం, జూలై 1:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి కూటమి ప్రభుత్వం ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమని తెలిపారు. మంగళవారం చిత్తూరులోనిసి యం కె రోడ్డు, కె.ఆర్.పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు నేతలు పాల్గొన్నారు.

# సుపరిపాలనతో తొలి అడుగు విజయవంతం చేద్దాం

- పదవుల కేటాయింపులో అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తాం
- అవకాశాలు రానివారికి భవిష్యత్లో తప్పక కల్పిస్తా
- పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు





**రాయదుర్గం-సూర్యవాస్తవం,జూలై 1:**

"కూటమి పాలనలో ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో నిర్ణయిం చుకునే అధికారం మీకే అప్పగించాం. మీ నిర్ణయానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. ఇప్పటికీ ఎవరికైనా అసంతృప్తి ఉంటే... రాబోయే రోజుల్లో తప్పక మంచి అవకాశాలు కల్పిస్తాం. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారందరికీ మంచి గుర్తింపు ఉంటుంది. పార్టీ అధిష్ఠానం ఆదేశానుసారం రేపటి నుండి 30 రోజులపాటు నిర్వహించబోయే సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కలసి రావాలని" పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని సీతారామాం జనేయస్వామి ఫంక్షన్ హాలు లో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే నెల రోజులు పార్టీ బలోపేతానికి అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరు రోజులో కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజలతో మమేకమై కూటమి



విజయాలను ప్రజలకు వివరిచాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒకే ఏడాదిలో కూటమి ప్రభుత్వం దాదాపు నెరవేర్చుతోందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందుతుందన్నారు. అలాగే ఆగస్ట్ 15 నుండి మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతుందన్నారు. ఏడాదిలో మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, పింఛన్ రూ.వెయ్యి పెంపు, తల్లికి వందనం, తదితర సంక్షేమ పథకాలను ఆచరణలో పెట్టమని వివరించారు. స్థానికంగా రాయదుర్గం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన అనేక అంశాలను వివరించారు. జీడిపల్లి నుండి భైరవాణితిప్ప ప్రాజెక్ట్ కు కృష్ణా జలాల పంపిణీకి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఆవులదట్ల, మల్యామ్ ఉపకాలువ ల నిర్మాణం, రూ.32కోట్లతో తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు, కానేకల్లు లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టామన్నారు. కానేకల్లు లో రూ.48కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, రహదారుల నిర్మాణం, గ్రామాల్లో సి సి రహదారులు, గోకులం షెడ్లు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఒకేరోజు అన్ని గ్రామీలలో సమావేశాలు నిర్వహించి గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేయటం జరిగిందన్నారు. యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో ఒకేసారి 16500 టీచర్ పోస్టుల భర్తీకి సన్నాహాలు చేశామన్నారు.

అధికారంలోకి రాగానే రైతులకు కలవపెట్టిన రైతు టైటిల్ డీడ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. వైకాపాలో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి పట్టా లెక్కించామన్నారు. రైతాంగానికి అవసరమైన 68 ప్రభుత్వ పథకాలను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల పరికరాలను తిరిగి సబ్సిడీ పై అందిస్తున్నట్లు వివరించారు. అర్ధంతరంగా ఆగిపోయిన గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవనాల నిర్మాణం, రూ.మూడు కోట్లతో రాయదుర్గం అభివృద్ధి పనుల ప్రారంభం తదితర అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటూ వస్తుందన్నారు. గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ధాన్యం, జొన్న, కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి కనీస మద్దతు ధరపై కొనుగోలు చేశామన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల్నిపరిసీలించి నష్ట పరిహారానికి ప్రభుత్వానికి సిఫార్సు చేయించామన్నారు. రైతు కు కష్టం వచ్చినా ప్రతిసారి ఏదో రూపంలో ప్రభుత్వం ఆదుకుంటూ వస్తోందన్నారు. ఇలాంటి అనేక అంశాలపై ప్రజలను జాగృత పరచాలని సూచించారు.

**పార్టీ పదవులపై అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిద్దాం:** సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయటానికి అధిష్ఠానం నిర్మాణం తీసుకుందని తెలిపారు. అందులో భాగంగా మండల స్థాయిలో కన్వీనర్, కో కన్వీనర్ల ఎంపికకు ప్రతి మండలానికి అధిష్ఠానం నియమించిన పరిశీలకులు వచ్చారన్నారు. అందరూ కలసికట్టుగా ఇద్దరి పేర్లను సిఫార్సు చేయాల్సి ఉంటుందని సూచించారు. పార్టీ క్యాడర్ పై నమ్మకంతో మీ నాయకుల్ని ఎంపిక చేసుకునే బాధ్యత మీకే అప్పగించారన్నారు. తప్పని సరిగా మండల కన్వీనర్ లను మార్చాలని పార్టీ తీసుకొన్న నిర్ణయాన్ని అందరూ గౌరవించాలన్నారు. పార్టీ నిర్ణయంతో కాస్తపడి పనిచేసిన వారెవరికైనా ఇబ్బంది అనిపిస్తే తన దృష్టికి తేవాలని సూచించారు. ఆ తర్వాత జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుర్తింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎన్నికల పరిశీలకులు కృష్ణ కుమార్, ఈటిసి స్వామి దాస్, దాలవాయి వేంకట నారాయణ, సాకే గంపన్నలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లి రాజు, పోరాళ్ల పురుషోత్తం, టి.హనుమంతు, గాజుల వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట మీద నిలబడడం సీఎం చంద్రబాబు నైజం





**కుప్పం- సూర్య వాస్తవం, జూలై 1 :**కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్, దామోదర్ ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిలోనే పెన్షన్లను పెంచి సకాలంలో లబ్ధిదారులకు అందజేస్తూ పారదర్శక ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నడిపిస్తున్నారని కుప్పం మున్సిపాలిటీ 18,19 వార్డుల కౌన్సిలర్లు జాకీర్, దామోదర్లు అన్నారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధి లోని 18,19 వార్డులలోని లబ్ధిదారులకు వారు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసినా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఆర్థిక వనరులు సమకూర్చడంలో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు మున్సిపల్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# పింఛన్న పంపిణీతో ప్రతి కుటుంబంలోనూ ఆనందం

- 60 లక్షల మందికి అండగా ప్రభుత్వం
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూలై 1:** ప్రతి నెల ఒకటవ తేదిన అందిస్తున్న పెన్షన్లుతో ప్రతి కుటుంబం లోను ఆనందం వెల్లి విరుస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. మంగళవారం మదనపల్లి పట్టణం, నియో జకవర్గం వ్యాప్తంగా జరిగిన పెన్షన్లు పంపిణి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా కమ్మ వీధి ,శేష్ మహల్ థియేటర్, మోతీ నగర్ ,ఈస్ట్ పేట్ ,బసినికొండ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జూలై నెలకు సంబంధించి వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు, పెన్షన్ అందజేసి వికలాంగుల నివాసాలకు నేరుగా ఎమ్మెల్యే వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మందికి ప్రభుత్వం అండగా వుంటూ ప్రతి నెల 1వ తేది నే పెన్షన్లు పంపిణి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అవ్వ, తాత, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు అందజేసి దేశ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ ప్రమీల, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సమ్మిళి తత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలి

- గ్రామపంచాయతీలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి-సూర్య వాస్తవం,జూలై 01:**జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలని జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రచార కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మి ళితత్వాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయు లు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిని సన్మానించిన జనసైనికులు



**పామిడి -సూర్య వాస్తవం, జులై 1:** అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడుని మంగళవారం జనసేన పార్టీ నాయకులు సన్మానించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ సేవ చేస్తే ప్రజల్లో మంచితనం పెంచుకుంటే పదవులైన మంచైనా మని ఇంటి దగ్గరికి వస్తాయి గమనించిన పామిడి జనసైనికులు మాత్రం గతంలో కూడా నర్స్ దినోత్సవం పాత్రికేయులు డాక్టర్స్ డే దినోత్సవం జరుపుకున్న ఎందుకంటే ఏది ఏమైనా దేవుడు తరువాత దేవుడులాంటివారు డాక్టర్ మాత్రమే డాక్టర్ గతంలో కరోనా సమయంలో ఎంతోమంది ప్రాణాల కాపాడిన వారిలోడాక్టర్ తిరుపతి నాయుడు ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, షేక్షావలి,వడ్డే రాము, కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్, జమీర్, కాజా, ఆటో సిద్ద, బాబు, సూర్య,రవి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# రేపు ప్రైవేటు పాఠశాలలు బంద్‌కు పిలుపు



**రాయదుర్గం -సూర్య వాస్తవం, జులై 1:** ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర మరియు జిల్లా కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలో ఆర్ .టి.ఇ.12(1) సి అడ్మిషన్లపై కొన్ని ప్రాంతాల్లో స్థానిక అధికారులు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా అడ్మిషన్ చేసుకోవాలని ఒత్తిడి తేవడం, షోకాజ్ నోటీసులు ఇస్తాము, గుర్తింపు రద్దు చేస్తాం అని బెదిరించడం, అగౌరవంగా వ్యవహరించడం పక్షపాత తనిఖీలు నిర్వహించడం లాంటి చర్యలపైన నిరసనగా ప్రైవేట్ ,కార్పొరేట్ యాజమాన్యాలు జూలై 3వ,తేదీన స్వచ్ఛంద బంద్ ను పాటించి నిరసన తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది. కావున రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు రాయదుర్గం తాలూకా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కమిటీ కూడా మద్దతు తెలియజేసి స్వచ్ఛందంగా బంద్ పాటించాలని నిర్ణయించడం అయినది కావున రాయదుర్గం తాలూకాలో ఉన్న అన్నీ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇందుకు సహకరించ వలసిందిగా రాయదుర్గం ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వన్నూర్ స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )